దిన పత్రిక
తొలి సమయం
బుధవారం । 1 । జూలై । 2026

# నూతన ఎంపీడీవోకు శుభాకాంక్షలు తెలియజేసిన మండల బిఆర్ఎస్ నాయకులు



**తొలి సమయం శ్రీరంగాపూర్**
ఈరోజు మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి ఇటీవల బదిలీపై విచ్చేసిన నూతన ఎంపీడీవో సువర్ణ.శ్రీరంగాపురం మండల బిఆర్ఎస్ నాయకులు మండల పార్టీ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలియజేసి,, శాలువాతో సన్మానించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో శ్రీరంగాపురం ముఖ్య నాయకులు మరియు మండల వివిధ గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది.

# ఎమ్మెల్యే కోరం కనకయ్య నాయకత్వంలోనే పనిచేస్తాం

## మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 30;**
ఎమ్మెల్యే కోరం కనకయ్యతో తమకు ఎలాంటి విభేదాలు లేవని, ఆయన నాయకత్వంలోనే తమ రాజకీయ ప్రయాణం కొనసాగుతుందని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, కాంగ్రెస్ నాయకుడు దొడ్డ డానియల్ స్పష్టం చేశారు.మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, ఎమ్మెల్యే కోరం కనకయ్యతో తమకు రాజకీయ, కుటుంబపరమైన సాన్నిహిత్యం ఉందన్నారు. చైర్‌పర్సన్ పదవి ఎమ్మెల్యే సహకారంతోనే లభించిందని, ఆయన సూచనల మేరకే అన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.తమ మధ్య విభేదాలు ఉన్నట్లు కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు ఇటువంటి దుష్ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్యను మరింత భారీ మెజారిటీతో గెలిపించేందుకు కృషిచేస్తామని వారు తెలిపారు.

# సంత ఏర్పాట్లను పరిశీలిస్తున్న తలకంటి ప్రభాకర్ రెడ్డి సర్పంచ్





**తొలి సమయం, వనపర్తి జూన్ 30**
పాన్గల్ మండలం బుసిరెడ్డి పల్లి గ్రామంలో 23/06/2026 గ్రామంలో సంతను ప్రారంభించడం జరిగింది. ఈరోజు సంత గ్రామ సర్పంచ్ కలకంటి ప్రభాకర్ రెడ్డి వ్యాపారస్తులను పలకరిస్తూ స్వాగతం పలిగారు అంత కుముందు గ్రామంలో ఉన్న గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి సంతా కార్యక్రమా న్ని ప్రారంభించారు ఈ సందర్భంగా తలకటి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ,, గ్రామ ప్రజల అవసరాలకు మరింత చేరువగా,, రైతుల ఉత్పత్తులకు సరైన మార్కెట్ గా బుసిరెడ్డిపల్లి వారంతపు సంత ఉంటుందని, ఈ సంత మా గ్రామ అభివృద్ధికి మరో ముందడుగు అని, గ్రామ ప్రజల సమిష్టి ఆలోచన నిర్ణయంతో ప్రారంభించుకు న్నామని, ప్రజలందరి ఐక్యత గ్రామ అభివృద్ధి అని, గ్రామంలో సంత ద్వారా ప్రజలకు తాజా కూరగాయలు, పండ్లు, నిత్యవసర వస్తువులు ఒకే చోటు ఉంటాయని, రైతు వినియోగ దారుల మధ్య ప్రత్యక్ష వాణిజ్యానికి వేదిక అని అన్నారు, సంత అభివృద్ధి గ్రామ ప్రగతి బాగుంటుందని అన్నారు, ప్రజలు సమన్వ యంతో సంతోషంగా సంత నిర్వహించుకోవాలని, బుసిరెడ్డిపల్లి, రాయన్ పల్లి, పుల్గర్ చర్ల, నగరాల గ్రామాల ప్రజలను కోరారు ఈ సంతకు సహకరించిన గ్రామపంచా యతీ పాలకవర్గాన్ని కి, గ్రామ ప్రజానీకానికి, అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్, వార్డు మెంబర్లు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులకు ఘన వీడ్కోలు

**తొలిసమయం, కొత్తగూడెం, జూన్ 30 :**
జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఘనంగా సన్మానించారు. 37 సంవత్సరాల సేవా కాలాన్ని పూర్తి చేసిన మల్లెంపాటి తిరుమలరావు, పెయ్యాల ప్రసాద్, సాలి పాపయ్యతో పాటు 36 సంవత్సరాలు సేవలందించిన మట్టూరి సత్యనారాయణ, కుప్పా వెంకట విశాల్ కుమార్ పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్పీ వారికి శాలువాలు కప్పి, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ, దీర్ఘకాలం పాటు నిబద్ధతతో సేవలందించిన అధికారులు కొత్త తరానికి ఆదర్శమని కొనియాడారు. పదవీ విరమణ అనంతరం ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అలాగే పదవీ విరమణ పొందిన సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీఆర్‌బీ డీఎస్పీ మల్లయ్య స్వామి, ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ మంజ్యా నాయక్, ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఆర్‌ఐలు సుధాకర్, లాల్ బాబు, కృష్ణారావు, పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు, సిబ్బంది, పదవీ విరమణ పొందిన అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: సర్పంచ్ కుంజా సుకనయ్య



**తొలి సమయం,ఇల్లందు;జూన్, 30:**
భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇంటింటి ఓటరు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సుదిమల్ల గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజా సుకనయ్య మాట్లాడుతూ, ఓటు హక్కు పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. నా పోలింగ్ బూత్ నా బాధ్యత అనే నినాదంతో ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా చూసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి బానోత్ హరిప్రియ నాయక్ ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లు (బీఎల్ఏలు), బూత్ లెవల్ అధికారులు (బీఎల్వోలు) సమన్వయంతో ఇంటింటికి వెళ్లి భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన ఓటరు నమోదు, సవరణ ఫారాలను పంపిణీ చేశారు. అలాగే ప్రతి ఓటరు తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో పరిశీలించుకోవాలని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజా సుకనయ్య, ఉపసర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, బీఆర్ఎస్ మండల నాయకుడు ఇరప కాంతారావు, బీఎల్ఏ చీమ రవి, వార్డు సభ్యులు ఊకే భద్రమ్మ, సువర్ణభాకా రమేష్, కాయం కమలాకర్‌తో పాటు ఇతర వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో పాఠ్యపుస్తకాల వ్యాపారంపై చర్యలు తీసుకోవాలి: పీడీఎస్‌యూ



**తొలి సమయం, ఇల్లందు;జూన్, 30.**
ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫాంల విక్రయాల్లో జరుగుతున్న అక్రమాలపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు గంగాధర గణేష్ డిమాండ్ చేశారు.ఇల్లందు పట్టణంలోని చంద్ర కృష్ణమూర్తి భవన్‌లో మంగళవారం నిర్వహించిన పీడీఎస్‌యూ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను ప్రైవేట్ విద్యాసంస్థలు పట్టించుకోకుండా బుక్‌స్టాల్ నిర్వాహకులతో కుమ్మక్కై పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫాంలు, టైలు, బెల్టులు తదితర వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు.పాఠ్యపుస్తకాల విక్రయాలను నియంత్రించాల్సిన విద్యాశాఖ అధికారులు తమ బాధ్యతలను విస్మరించి ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రైవేట్ విద్యాసంస్థల్లో పాఠ్యపుస్తకాల వ్యాపారం నిర్వహించరాదని స్పష్టమైన నిబంధనలు ఉన్నప్పటికీ అధికారులు వాటి అమలుపై దృష్టి సారించడం లేదని అన్నారు.మధ్యతరగతి, పేద కుటుంబాలు తమ వార్షిక ఆదాయంలో గణనీయమైన భాగాన్ని పాఠశాల ఫీజులు, పాఠ్యపుస్తకాల కొనుగోలుకే వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, దీంతో వారి జీవనోపాధిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజు నియంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయడంతో పాటు పాఠ్యపుస్తకాల వ్యాపారాన్ని అరికట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులు, పుస్తకాల అధిక ధరలను నియంత్రించే వరకు పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ సమావేశంలో లక్ష్మీనారాయణ, ఆయుష్, చరణ్, నికిల్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ సర్వేలో మరిపెడ మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలలు

## పాఠశాలల పనితీరు, వసతులపై సమగ్ర పరిశీలన

**తొలి సమయం మరిపెడ జూన్ 30**
కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సెంటర్ ఫర్ ఎకనామిక్ అండ్ సోషల్ స్టడీస్ (సి ఈ ఎస్ ఎస్) ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేసిన 5,363 ప్రభుత్వ పాఠశాలల్లో భాగంగా మరిపెడ మండలంలోని 11 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రత్యేక సర్వే నిర్వహిస్తున్నారు.సర్వే పర్యవేక్షణ అధికారి జి. అరుణ మరిపెడ మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌ను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో బోధనా విధానం, మధ్యాహ్న భోజన పథకం అమలు, మౌలిక వసతులు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల అభిప్రాయాలు, ఉపాధ్యాయుల ఫీడ్‌బ్యాక్, అలాగే స్థానిక సమాజ ప్రతినిధుల అభిప్రాయాలను సేకరించారు.పాఠశాలల అభివృద్ధి, నిర్వహణ, విద్యా ప్రమాణాలు, కమ్యూనిటీ భాగస్వామ్యం వంటి అంశాలపై సమగ్రంగా పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించనున్నట్లు జి. అరుణ తెలిపారు.ఈ సందర్భంగా తెలంగాణ మోడల్ స్కూల్‌లో కిచెన్ షెడ్ లేకపోవడంపై ఫిర్యాదులు అందాయని, వాటిని నివేదికలో



పొందుపరుస్తామని పేర్కొన్నారు. సర్వే నివేదిక ఆధారంగా అవసరమైన నిధులు మంజూరై, పాఠశాలల్లో మౌలిక సదుపాయాల మెరుగుదలకు అవకాశం ఉంటుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రభుత్వ పాఠశాలల పనితీరు, వసతులు, విద్యా నాణ్యతపై సమగ్ర అంచనా వేసి, అవసరమైన అభివృద్ధి చర్యలు చేపట్టేందుకు ఈ సర్వే ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ అక్తరుజ్జమన్, వైస్ ప్రిన్సిపాల్ జానకి రాములు, ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# వంద శాతం విజయవంతమైన పల్స్ పోలియో కార్యక్రమం




## ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు

## ఇంటింటి సర్వేతో మిస్ అయిన పిల్లలను గుర్తించిన వైద్య సిబ్బంది

## బస్టాండ్‌లో ప్రత్యేక కేంద్రం ఏర్పాటు చేసి ప్రయాణికుల పిల్లలకు టీకాలు

## వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆధ్వర్యంలో

**తొలి సమయంమరిపెడ, జూన్ 30:**
మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం వంద శాతం విజయవంతమైంది. మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఐదేళ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేసి లక్ష్యాన్ని పూర్తిచేశారు.వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి పర్యవేక్షణలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి చిన్నారుల వివరాలను సేకరించారు. పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేకంగా చుక్కలు వేశారు. ఏ ఒక్క చిన్నారి కూడా మిగిలిపోకుండా చర్యలు చేపట్టారు.కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రవి పలు అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి పోలియో చుక్కల పంపిణీ తీరును పరిశీలించారు. సిబ్బంది నిర్వహించిన రికార్డులను తనిఖీ చేసి, మిస్ అయిన పిల్లలు ఉన్నారా అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య సిబ్బందికి సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు.ప్రయాణాల్లో ఉండే పిల్లలకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు మరిపెడ బస్టాండ్‌లో ప్రత్యేక కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు కొనసాగిన ఈ కేంద్రంలో ప్రయాణికుల పిల్లలకు సైతం టీకాలు అందించారు.ఈ కార్యక్రమాన్ని వైద్యులు డాక్టర్ స్వామి, డాక్టర్ వెంకన్న, డాక్టర్ పూజిత, డాక్టర్ కిరణ్ పర్యవేక్షించారు. పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపర్‌వైజర్లు ఆచార్యులు, లలిత కుమారి, వెంకన్న, మాధవి ,.హెల్త్ అసిస్టెంట్లు వీరయ్య, నర్సయ్య, పల్లె దవాఖానా సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో విస్తృతంగా సేవలందించారు. వారి సమన్వయంతో మరిపెడ మండలంలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా పూర్తయింది.

# కొత్తూరులో రూ.10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



**తొలి సమయం,ఇల్లందు;జూన్, 30:**
ఇల్లందు మండలంలోని సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ కుంజా సుకనయ్య శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణాన్ని నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, ఇందిరమ్మ గృహాల నిర్మాణంలో భాగంగా స్లాబ్ పనులు కూడా వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఊకే లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు ఎర్రయ్య, ఊకే భద్రమ్మ, సూర్యపాక రమేష్, కల్తి పద్మ, గ్రామ పెద్దలు ఊకే అబ్బయ్య, చీమల బక్కయ్య, ఊకే ఎర్రయ్య, ఊకే బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్‌పోర్ట్ సన్మానం చేసిన ఈరోజు అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు





**తొలి సమయం, వనపర్తి జూన్ 30**
నూతనంగా వచ్చిన వనపర్తి జిల్లా ట్రాన్స్ పోర్ట్ అధికారినీ గౌరవపూర్వకంగా కలిసి సన్మానం చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు. ఈరోజు ఉదయం డి.టీ.వో ఆఫీస్ లో జిల్లా రవాణా సంస్థ అధికారి అయిన సురేష్ కుమార్ గారు ఈ మధ్యనే జిల్లాకు బదిలీ అయి వచ్చినందున ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులను పరిచయం చేసిన తరువాత ఆయనకు ఘనంగా శాలువాతో అధ్యక్షుడు డాక్టర్ సతీష్ యాదవ్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వర్లు, టిడిపి నాయకుడు కొత్తగొల్ల శంకర్, టీ.జే.ఎస్ నాయకులు మహమ్మద్ షఫీ, ఐక్యవేదిక నాయకులు రాజనగరం రామస్వామి, జుబేర్, ఉమేష్ తదితరులు ఘనంగా సత్కరించడం జరిగింది. ఆయనతో మాట్లాడుతూ చిన్నచిన్న కార్మికులు అంటే ఆటో , మరియు జీపు డ్రైవర్లను మంచిగా చూసుకోవాలని, వారితో డబ్బులు తక్కువగా ఉన్న సహకరించాలని, కింది అధికారులు గానీ ఏజెంట్లు.. ఎవరు కూడా వారిని సతాయించకుండా చూడాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# కార్మికుల సమస్యలు పరిష్కరించాలి తొర్రూర్ ఎమ్మార్వోకు సిఐటియు వినతి



**తొలి సమయం,తొర్రూర్, జూన్ 30**
భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో తొర్రూర్ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. అందులో ప్రధాన డిమాండ్లుగా.. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి.వెల్ఫేర్ బోర్డు స్కీములను ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పగించొద్దు.కార్మికులకు అనవసర వైద్య పరీక్షలు చేయొద్దు. కార్మికులు సహజ మరణం చెందితే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలి.55 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి నెలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలి.పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లెయిమ్‌లను వెంటనే విడుదల చేయాలి.గత ప్రభుత్వం హామీ ఇచ్చిన ద్విచక్ర వాహనాలను భవన నిర్మాణ కార్మికులకు అందజేయాలి.ఇళ్లు లేని భవన నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలి. కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి జమ్ముల శ్రీను, భవన నిర్మాణ మండల అధ్యక్షుడు పల్లె వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు తిమ్మిడి రవి, మారుపెల్లి నాగన్న తదితరులు పాల్గొన్నారు.